# సింగిల్ పేజీ కథలు

## పేదరికం

"బాబూ! దరమం సెయ్యండి!"

దాదాపు రెండు నిమిషాల నుండి మాకు దగ్గరలో వున్న ప్రయాణీకుల గుంపువద్ద నిలబడి ఓ ముసలామె కాని ముసలామె అడుగుతోంది.

"పోమ్మా! పో!" ఒకరు కసురుకున్నారు.

"బాబూ! దరమం!"

"చెబితే నీకు కాదూ..పొమ్మంటే.." మరొకరు యీసడించుకున్నారు.

"అనాదను..బాబూ! దరమం సెయ్యండి!" ఆమె మళ్ళీ అడిగింది.

"పొద్దున్నే నీకు పనేమీ లేదామ్మా!" ఒకరు ఆమెను ఎద్దేవా చేశారు.

కిక్కిరిసిపోయిన ప్లాట్‌ఫామ్ సీజన్ ఉద్యోగులతో, విద్యార్థులతో, స్పాట్ వాల్యుయేషన్‌కు వెళ్ళే మాబోటి అధ్యాపకులతో, ప్రయాణీకులతో పెళ్ళిపందిరిలా కళకళలాడుతోంది.

ఎలా లేదన్నా..రోజుకు ఆ సీజన్‌లో రెండు వందల సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల సర్‌ఛార్జి టికెట్లు అమ్ముడవుతాయని స్టేషన్ వర్గాల భోగట్టా!

రంగు రంగుల మాచింగ్ చీరలతో, చుడీదార్‌లతో..పంజాబీ డ్రస్‌లతో..చేతుల్లో హ్యాండ్‌బాగ్‌లతో..పుస్తకాల బాగ్‌లతో 'కలర్‌ఫుల్'గా ఉంటే..ఆ రంగులను తమ కళ్ళనిండా నింపుకోవాలనుకునే టకప్ చేసిన పాంట్‌లు, కాలేజీ షూలు పడే ఉబలాటాలను చూసి నెరిసీ నెరియని తలలు, పూర్తిగా నెరిసిన తలలు, బాధ్యతలతో బరువెక్కిన తలలు, ముసి ముసి నవ్వులు నవ్వుకుంటున్నాయి.

"అమ్మా దరమం సేయండి!"

ఆ అడుక్కునే ముసలామె ఆ గుంపును ఎందుకు వదలిపెట్టడం లేదో... జాగ్రత్తగా వాళ్ళని పరిశీలిస్తే అర్థమైంది.

ఐదుగురు మగవారు. ముగ్గురు ఆడవాళ్ళు గుంపుగా ఉన్నారు. అంతా ఖరీదుగానే కనిపిస్తూనే ఉన్నారు. మగవాళ్ళ మెడలో గొలుసులు, వ్రేళ్ళకు ఉంగరాలు, ముంజేతికి బ్రాస్‌లెట్‌లు, ఖరీదైన రిస్ట్ వాచీలున్నాయి. ఆడవాళ్ళ మెడలను కప్పేసిన బంగారు నగల గలగలలు, పట్టుచీరల గరగరలు దూరంగా నిలబడ్డ మాకే వినిపిస్తున్నాయి. అంత ఖరీదైన వాళ్ళు కనీసం ఓ రూపాయన్నా యివ్వకపోతారా అని ఆ ముసలామె అక్కడ నుండి కదలడం లేదు.

"పొద్దున్నే పనేమీ లేదటమ్మా!" అంతకు ముందు అన్న వ్యక్తే రెట్టించాడు.

"కడుపు కాల్తా వుంటే, పొద్దనేదీ..మద్దేనమేదీ.." భిక్షుకి అంది.

"ఫరవాలేదే...మాటలు నేర్చుకున్నావ్" ఓ మహిళామణి ఎద్దేవా చేసింది.

"ముసిల్దానికి మాటలేటుంటాయమ్మా! దరమం యియ్యండమ్మా! మీకు పున్నెముంటాది" ఆమె దీనాతి దీనంగా అడుగుతూనే వుంది.

"అవ్వా!"

అటుగా వచ్చిన ఓ కుంటికుర్రవాడు పిలిచాడు.

"ఏం బాబూ!"

"ఇందా! ఇది వుంచు!" రూపాయి ఆమె చేతిలో పెట్టి కుంటుకుంటూ వెళ్ళిపోయాడు.

"మనసుండాలి బాబూ..దరమం సెయ్యాలంటే.."

అప్పటికి గానీ ఆమె గొణుక్కుంటూ కదలలేదు.

ఉదయం ఏడున్నర దాటుతున్నా ఏడు గంటలకు రావలసిన ట్రైన్ రావడం లేదు.

"ఆరుద్రగారన్నట్లు...నువ్వు ఎక్కవలసిన రైలు ఓ జీవితకాలం లేటు!" తెలుగు పాఠాలు చెప్పే సీతాపతి అన్నాడు.

"దేశంలో క్రమశిక్షణ అంటూ ఏడిస్తేగా! 'పంక్చుయాలిటీ' అన్న పదానికి అర్థం తెలిస్తేగా!" కామర్స్ చెప్పే లక్ష్మీపతి చిరాకుపడ్డాడు.

"గురువుగారూ! మన లక్ష్మీపతికి తెలిసినంత క్రమశిక్షణ, టైమ్ మేనేజిమెంట్ తెలిస్తే, రైల్వేలు ఏనాడో బాగుపడేవి! ఆయనలాగా మూడు డాబాలతో, ఆరు ఫ్లాట్లతో వర్ధిల్లేవి!" సీతాపతి అన్నాడు.

"మైడియర్ సీతాపతీ! టైమ్ విలువ తెలుసుకుంటే 'టైమ్ యీజ్ మనీ!' ఆడదాని హృదయం లోతు తెలుసుకోవడం ఎంత కష్టమో టైమ్ విలువ తెలుసుకోవడం కూడా అంతే కష్టం! అది తెలుసుకున్న నాడు..తెలుసుకున్న వాడు..ఎవడైనా..నాలా సంపాదించగలుగుతాడు" లక్ష్మీపతి కాలర్ ఎగరేశాడు.

నిజమే! లక్ష్మీపతి కాలేజీలో ఉన్నంతసేపూ బిజినెస్ చేస్తాడు. ఓ వైపు ఇన్సూరెన్స్ పాలసీలు చేర్పిస్తాడు. మరో వైపు చిట్‌ఫండ్స్ సభ్యత్వం కల్పిస్తాడు. ఓ వైపు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తాడు. అందుకే అతని ఆర్థిక జీవితం మూడు పూవులు ఆరుకాయలుగా వుంది.

"బాబూ! దరమం సెయ్యండి!"

ఇంతలో ఆ ముసలామె మావైపు వచ్చింది.

ఇద్దరో ముగ్గురో నిలబడి కబుర్లు చెప్పుకుంటుంటే- ఎవరో ఒకరు ధర్మం చేయకపోతారా..అని ఆమె ఆశ!

నిశ్శబ్దంగా రెండో కంటికి తెలియకుండా ఓ అర్థరూపాయి ఆమె చేతిలో పెట్టా!

"అడుక్కోవడం వీళ్ళకు అలవాటయిపోయింది. పని చేయని సోమరిపోతులుండబట్టే దేశం యిలా తగలబడిపోయింది" లక్ష్మీపతి ఈసడించుకున్నాడు.

మెడలో గొలుసు.. ఉంగరాల వ్రేళ్ళతో మెరిసిపోతున్న లక్ష్మీపతి ఏమయినా యివ్వకపోతాడా అని చూస్తోంది.

"పనిచేసే ఓపిక ఉంటే...యిలా ఎందుకడుక్కుంటా బాబయ్యా!"

"ఇలా..అడుక్కుంటూ బ్రతుకీడ్చుకుంటూ..బ్రతక్కపోతే..ఏం?" లక్ష్మీపతి ఆమెను మరోమారు ఎద్దేవా చేశాడు.

"ఊపిరి పోయేంతవరకూ బ్రతకాలిగా నాయనా! అందుకే యీ యావ!"

రెండు క్షణాలు చూసి ఏమనుకుందో ఏమో ఆమె భారంగా వెళ్ళిపోయింది.

"దానం ఎప్పుడు చేయాలి గురువుగారూ! ఎవరికి చేయాలంటారు?" సీతాపతి నన్నుద్దేశించి అన్నాడు.

"అతిథి దేవోభవ..అని పెద్దలు చెబుతారు. అంటే...తల్లిదండ్రులు, గురువు తరువాత ఈ భూమిపై కనబడే మరో దేవుడే అతిథి! తిథి చూడకుండా వచ్చేవాడు అతిథి! దానం కోసం చేయి చాచి అడిగేవాడు అభ్యాగతుడు. వారికి సేవ చేయమనే మన గృహస్థాశ్రమం చెబుతుంది. అదే మానవతా దృక్పథం. ఉన్నదాన్లో కొద్దో గొప్పో పాత్రత ఎరిగి దానం చేయమని చెబుతారు. ఆమె మధ్య వయస్కురాలయినా, ముసలామెలా కనిపిస్తోంది. ఎవరూ లేరంటోంది. కనుక అనాథ క్రిందే లెక్క! ఇటువంటి అనాథకు దానం చేయకపోవడం తప్పు. మనం యిచ్చే అర్థో, రూపాయో, వాళ్ళ కడుపు నింపుతుంది. పార్టీలపేరుతో, వినోదాల పేరుతో మనం ఎంత ఖర్చు చేయడం లేదు. తగలెయ్యడం లేదు."

నేను లక్ష్మీపతి యిప్పించే పార్టీల గురించి పరోక్షంగా అన్నానని గ్రహించిన లక్ష్మీపతి కస్సుమన్నాడు.

"నువ్వేదో..ముందు యిచ్చి ఏడు! తరువాత మాకు సలహాలు చెప్పవచ్చు!"

"గురువుగారు ఎప్పుడో యిచ్చారు. ఇవ్వంది, నువ్వూ, నేనే!"

నేను ఆమెకు ధర్మం చేయడం ఎప్పుడు గమనించాడో, సీతాపతి జవాబిచ్చాడు.

ఇంతలో "యువర్ అటెన్షన్ ప్లీజ్" ఎనౌన్స్‌మెంట్

# స్వరావళి 22
## (సరిగమపదని కేళి)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మ | గ | కే | | స | ని | ళి |
| ళి | | గ | | ద | ని | | కే | |
| రి | | కే | | | ళి | ద | | |
| | కే | | ని | | గ | ళి | | ప |
| | ప | ళి | | | కే | | రి | |
| గ | | | ళి | | ప | కే | ద | |
| ని | | ద | | ళి | | రి | | కే |
| కే | ళి | | రి | గ | | | | ని |
| | రి | ప | కే | | స | | ళి | |

## ఆటాడుకుందాం రండి!

'సుడోకు' అనే సరికొత్త అంకెల క్రీడ అమెరికాలో పుట్టి జపాన్ ద్వారా ప్రాచుర్యం పొంది, ప్రస్తుతం మన దేశంలోనూ వేగంగా పాకిన విషయం మీకు తెలుసు. గణితానికి భారతదేశం ప్రపంచానికి కానుకగా ఇచ్చిన సున్న '0' మాత్రం 'సుడోకు'లో లేదు.

కాబట్టి అంకెలను వదలి అక్షరాలతో 'సుడోకు'ను దేశీయంగా మలచాలని రూపొందించిందే ఈ 'స్వరావళి'. సప్తస్వరాలయిన స రి గ మ ప ద ని లను కేళిగా మలుచుకుని సాగే క్రీడ ఇది. 1 2 3 4 5 6 7 8 9 అనే అంకెల స్థానంలో 'స రి గ మ ప ద ని కే ళి' అనే అక్షరాలు ఈ స్వరావళిలో ఉంటాయి.

★ మీరు మొదట గమనించవలసింది ఏమిటంటే ఈ స్వరావళి పజిల్‌లో మొత్తం 9 పెద్ద గళ్ళు ఉన్నాయి. తిరిగి ఒక్కొక్క పెద్ద గడిలో 9 చిన్న గళ్ళున్నాయి.

★ ఒక్కొక్క పెద్ద గడిలోని 9 చిన్న గళ్ళలో మీరు ***సరిగమపదని*** అనే అక్షరాలు వేయాలి. ***కేళి*** అనే రెండక్షరాలు ఎక్కుడుంటాయో మేమే ఇచ్చాం. అవి కాక ఇపుడున్న అక్షరాలను మార్చకూడదు. ఒకసారి వచ్చిన అక్షరం (స్వరం) మళ్ళీ రాకూడదు.

★ ఇదే తరహాలో పెద్దగళ్ళు తొమ్మిదింటినీ నింపాలి.

★ ఆ తర్వాత పూర్తి పజిల్‌లో నిలువుగా వున్న 9 చిన్న గళ్ళను అడ్డంగా వున్న 9 చిన్న గళ్ళను చూడండి. నిలువుగా అడ్డంగా అన్ని వరుసలూ చూడండి. ప్రతి వరుసలో ఏదో విధంగా 'సరిగమపదనికేళి' అని అన్ని అక్షరాలూ ఉండాలి. ఏ వరుసలో కూడా వచ్చిన అక్షరం మళ్ళీ రాకూడదు. అక్షరాల గారడి ఆడండి మరి!

**నిర్వహణ: సుధామ**

స్వరావళి-22 పూరణం 66 వ పేజీలో చూడండి.

వినిపించింది.

ఒక్కసారిగా ప్లాట్‌ఫాం పైన జనమంతా ఉలిక్కిపడ్డారు.

అప్పటికే ట్రైన్ ప్లాట్‌ఫాం పైకి వచ్చేస్తోంది.

ముందు హెచ్చరిక లేకుండా ఎనౌన్స్‌మెంట్‌తో వచ్చిన ట్రైన్‌ను చూసి ప్రయాణీకులలో కలకలం మొదలైంది. అంతే! త్రొక్కిసలాట ప్రారంభమైంది.

ఎవరికివారే ట్రైన్‌లో సీటు సాధించాలని ఒకటే పరుగు.

"సీతాపతీ! ముందుగా వెళ్ళి సీట్లు పట్టుకో!" లక్ష్మీపతి హెచ్చరించాడు.

సీతాపతి ముందుకు పరిగెత్తాడు. నేను అతనిని అనుసరించాను.

కొంచెం భారీకాయంతో లక్ష్మీపతి మా అంత వేగంగా కదలలేకపోతున్నాడు.

ప్లాట్‌ఫాం అంచువద్ద మేం నిలబడి ఉన్నాం. నాలుగడుగులు వేశానో లేదో...

"అమ్మా!" లక్ష్మీపతి ఆర్తనాదం వినిపించింది.

వెనకనుండి పరిగెడుతున్న మరెవరో త్రోసినట్లున్నారు.

ప్లాట్‌ఫాం అంచు నుండి పడబోతూ వాడు వేసిన కేక అది.

నా చేతికి అందనంత దూరంలో..లక్ష్మీపతి!

అప్పటిదాకా మాకు దగ్గరగా నిలబడి వున్న అడుక్కునే ముసలామె వాడిని ఒడిసి పట్టుకుంది. పడబోయే వాడికి ఆధారం యిచ్చి నిలబెట్టింది.

"ఏమయింది లక్ష్మీపతీ?" సంఘటన చూసిన నేను వాడి దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చాను.

"ఎవరో తోశారు గురూ! జారిపడబోతుంటే..పట్టుకుంది. అమ్మో!..పడిపోతేనే.." ఒక్కసారిగా వాడికి చెమటలు పట్టాయి.

"జాగరత నాయనా! ఏ యమ్మ కన్నబిడ్డవో! నువ్వు పది కాలాలు సల్లగా ఉండాల! నాకు దరమం సెయ్యకపోతే మాని! నాలాంటోల్లకి పెట్టాలంటే నువ్వు సల్లగా ఉండాల..సల్లగా ఉండాల"

క్రిందపడిన బొచ్చె తీసుకుని ఆ ముసలామె వెనుదిరిగింది.

లక్ష్మీపతి నోట మాట లేదు. వాడి మొహంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు.

నాకు ఆమెలో నిరుపేద కనిపించలేదు. లక్ష్మీమిట్టల్‌ని మించిన ధనవంతుడు కనిపించాడు.

అంతా ట్రైన్ ఎక్కే హడావిడిలో ఉన్నారు!

-యం.సూర్యప్రసాదరావు (ఖమ్మం)